# గులిక

**- కళ్లం సుందరరామిరెడ్డి**



ఆ రోజు ప్రముఖ రచయిత నారాయణ మూర్తి పెద్దకర్మ. ఆయన చనిపోయి ఆ రోజుకి పదిహేను రోజులైంది. ఆయన మరణ వార్త సాహిత్యలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రముఖ రచయితలందరూ ఆయనకు నివాళులర్పించారు. కర్మకు వచ్చిన బంధువులందరూ వెళ్ళిపోయారు. ఆరోజే ఆస్తిపంపకం కూడ జరిగింది. ఉన్న ఆస్తిని కొడుకు లిద్దరూ సమానంగా పంచుకున్నారు. పంపకం చివరలో ఇంట్లోని అటక మీద తాళం వేసిన ట్రంకు పెట్టె కన్పించింది. వెంటనే అన్నదమ్ము లిద్దరూ దానిని క్రిందకు దించారు. ఆ పెట్టెలో వారికి తెలియని ఆస్తి వివరాలేవో ఉండవచ్చు ననుకున్నారు. తాళం చెవి కోసం ఇల్లంతా వెతికారు. కానీ కన్పించలేదు. చివరకు ఇనుపరాడ్‌తో తాళం పగుల గొట్టారు. ఆ పెట్టెలో వారు ఊహించి నట్లుగా ఆస్తికి సంబంధించిన వివరాలేమీ లేవు గానీ పది పేజీల స్క్రిప్టు మాత్రం కన్పించింది. ఏమిటా అని తీసికొని చూస్తే కథకు సంబంధించిన స్క్రిప్టుగా తోచింది. పేరు 'గులిక' రచయిత నారాయణమూర్తి అని వ్రాసి ఉంది. ఆ కథా స్క్రిప్టును ట్రంకు పెట్టెలో పెట్టి తాళం వేసి ఎందుకు భద్రంగా దాచి ఉంచారో అర్థం కాలేదు. వెంటనే వెళ్ళి వాళ్ళమ్మనడిగారు. అది విని వాళ్ళమ్మకు కళ్ళవెంట జలజల కన్నీళ్ళు కారాయి. ఏవో స్మృతులు జ్ఞప్తికి వచ్చాయి. గతం చెప్పటం ప్రారంభించింది.

మీ నాన్నగారికి చిన్నప్పటి నుండి సాహిత్యమంటే మక్కువ. ఆ మక్కువే ఆయన చేత కథలు వ్రాయించేలా చేసింది. మా పెళ్ళయ్యే నాటికి ఆయన కథలు చాలా పత్రికల్లో అచ్చయ్యాయి. ఆయన కథలు, వ్యాసాలు వాస్తవానికి దగ్గరగా జనం గుండెల్ని తట్టి లేపినట్లుగా ఉండేవి. ఆ రచనల వలన మంచిపేరు

## మంచి ప్రేమ నవల వ్రాస్తా



హీరోయిన్‌గా పేరొంది ప్రముఖ హీరో అజయ్‌దేవగన్‌ని వివాహమాడిన కాజోల్‌కి ఒక అద్భుతమైన నవల వ్రాయాలని వుందిట! గొప్ప ప్రేమకథను వ్రాస్తాననీ, అది సంచలనం సృష్టించుతుందనీ అంటోంది. చావు గురించి, కష్టాల గురించి వుండే కథాంశాలతో వచ్చే పుస్తకాలంటే నా కిష్టం లేదు అంటోంది కాజోల్.

ప్రతిష్ఠలైతే రాలేదు గానీ ఏదో కొంత పారితోషికం వచ్చేది దానితో కుటుంబం ఏ ఇబ్బంది లేకుండా గడచిపోతుండేది. ఆయన ఓ పద్ధతి ప్రకారం రచనలు చేసేవారు. "ఏ పత్రిక ఎలాంటి కథలు ప్రచురిస్తుంది? ఏ పత్రిక రెమ్యూనరేషన్ ఎక్కువ ఇస్తుంది?" అని ఆలోచించి జాగ్రత్తగా రచనలు చేసేవాడు. అలా రోజులు గడచిపోతున్న సమయంలో మీ నాన్నగారు తన మేధా శక్తినంతా ఉపయోగించి అమోఘమైన కథ ఒకటి వ్రాశాడు. దాని పేరు 'చివరకు మిగిలింది'. మీ నాన్నగారు కథను చదువుతుంటే నాకు కన్నీరు ఆగలేదు. వెంటనే ఈ కథ చాల అద్భుతంగా ఉందండి. మీకు మంచి పేరు వస్తుంది. ఇప్పటివరకు వ్రాసిన మీ కథలన్నింటికంటె ఇది చాల ఉత్తమమైన కథ అవుతుందని చెప్పాను.

ఇంతకీ ఆ కథ ఏంటంటే కథలో పాత్ర ధారి మహా పిసినారి. తాను తినడు, తన వారిని తిననివ్వడు. పైసకు పైసా కూడబెట్టడమే తన జీవిత ధ్యేయంగా భావించేవాడు. అయితే అతని వృద్ధాప్యంలో అతని కుటుంబ సభ్యులందరు అతన్ని చీదరించుకొని బాధపెట్టారు. అతడు మరణించాక కర్మ కూడ తూతూ మంత్రంగా నిర్వహించారు. పీడ విరగడైందని సంతోషించారు. అయితే ఆస్తి పంపకాల దగ్గర తెలిసింది అసలు రహస్యం. ఆయనకు తన కుటుంబ సభ్యుల పట్ల ఎలాంటి ప్రేమ ఉందో, వాళ్ళకీ తెలియకుండా ఆయన రెక్కల కష్టం మీద సంపాదించిన ఆస్తిని వివరంగా ఎవరికీ అన్యాయం చేయకుండా సమానంగా వీలునామా వ్రాసి ఉంచాడు. దాంతో అప్పటిదాకా ఏ పూటకాపూట జరగడమే కష్టంగా ఉన్నవారు ధనవంతులైనారు. పదిమందిలో మంచి గౌరవస్థానానికి ఎదిగారు. చివరకు పిసినారిగా ప్రవర్తించిన ఆయనకు ఏం మిగిలింది? ఎందుకోసం అతడంత కష్టపడింది? ఎందుకు కుటుంబ సభ్యులందరి చేతా చీదరింపబడ్డాడు? ఇది క్లుప్తంగా ఆ కథ.

మీ నాన్నగారు కథను ఎంతో గొప్పగా విభిన్నమైన శైలితో విషాదభరితంగా రచించారు. వెంటనే కథను పత్రికకు పంపించారు. మొదట్నుండీ ఆయన కథను ప్రచురించి ఆయనను ప్రోత్సహించిన ప్రముఖ పత్రికది. వారం రోజుల తరువాత ఆ పత్రిక సంపాదకుని దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది. ఉత్తరం నిండా సంపాదకుని ప్రశంసలే. అంతకు ముందు ఎన్నడూ రాని ప్రశంసలు. కథ చదవగానే సంపాదకునికి కన్నీళ్ళు వచ్చినాయట. ఎప్పుడూ హాస్య కథలనే ఇష్టపడే సంపాదకునికి ఈ విషాదభరితమైన కథ బాగా నచ్చింది. వీలైనంత త్వరలో కథను ప్రచురిస్తామని వ్రాశాడు. అదే విధంగా కొన్ని రోజుల తరువాత ఆ కథ అచ్చైంది. పాఠకులు జేజేలు పలికారు. తెలిసినవారు, ఆప్త మిత్రులు పొగడ్తలతో ముంచెత్తారు. డబ్బు ఎక్కువైతే రాలేదుగాని కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయి. ఆ ఒక్క కథతో అగ్రశ్రేణి రచయితగా గుర్తింపు వచ్చింది. జీవితమంటే అందమైన పూలతోటలా అనిపించింది. ఇలా కొన్నాళ్ళు గడచిన తరువాత ఊహించని సంఘటన ఒకటి జరిగింది. ఎంతో గొప్ప కథ అనుకున్న స్క్రిప్టు ఒకటి వెనక్కు తిరిగి వచ్చింది. అలా పంపిందెవరో కాదు, మొన్నటి దాకా మీ నాన్నగారి కథలు ప్రచురించి "చివరకు మిగిలింది" కథతో అగ్రశ్రేణి రచయితగా గుర్తింపు తెచ్చిన ప్రముఖ పత్రిక సంపాదకుడే. "కథ ఎందుకు తిరిగి వచ్చిందా?" అని తీవ్ర ఆలోచనలో ఉండగా స్క్రిప్టు మధ్యలో నుండి సంపాదకుని లెటరు జారి పడింది. అందులో సారాంశమిలా ఉంది. మీరు పంపించిన కథ చాలా బాగుంది. కానీ 'చివరకు మిగిలింది' కథా స్థాయిలో లేదు. మీ గురించీ, మీ కథల గురించీ మా పాఠకులందరిలో ఓ రకమైన ఇమేజ్ ఉంది. ఇప్పుడు మీరు పంపిన కథను ప్రచురిస్తే వారి ఇమేజ్‌ను దెబ్బ తీసినట్లవుతుంది. దయచేసి 'చివరకు మిగిలింది'కథా స్థాయిలో మరొక కథను వ్రాసి పంపగలరని ఆశిస్తున్నాము. లెటరు చదివిన మీ నాన్నగారికి స్పృహ తప్పినట్లైంది. నోట మాట రాలేదు. రచనలు ప్రారంభించిన తొలి రోజులలో కూడ వెనక్కు రాని కథలు అగ్ర రచయితగా పేరు తెచ్చుకున్న తరువాత తిరిగి రావడం ఆయన జీర్ణించుకోలేకపోయారు. దానిని తిరిగి మరో పత్రికకు పంపారు. ఆశ్చర్యమేమంటే ఆ పత్రిక కూడ అలాగే తిరిగి వెనక్కి పంపించింది. దాంతో సంపాదకుని ఉత్తరం కూడ వచ్చింది. "మీరు ప్రముఖ రచయితలు. మీరు వ్రాసిన 'చివరకు మిగిలింది' కథ అమోఘం, అద్భుతం. ఆ స్థాయికి తగిన కథ ఏదైనా ఉంటే పంపించండి. వెంటనే ప్రచురిస్తాం. ఈ కథను వెనుక్కు పంపడానికి మనస్కరించడం లేదుగానీ తప్పింది కాదు. అర్థం చేసుకోగలరు" అని సంపాదకుని స్వదస్తూరితో వ్రాసి ఉంది.

ఆ ఉత్తరంతో బాగా నిరుత్సాహపడిన మీ నాన్నగారితో నేనన్నాను. "అలా బాధపడి లాభం లేదు..... కథలో ఏమైనా లోపముందేమో చూడండ"న్నాను. నా మాటను గౌరవించి కథను ఒకటి రెండు సార్లు చదివి వినిపించాడు. కథ బాగానే ఉంది. ఇది వరకు ప్రచురించిన కథల స్థాయికి ఏమాత్రం తీసిపోదు. అయితే చివరకు మిగిలింది కథా స్థాయిలో మాత్రం లేదు. అంత సంచలనాన్ని మాత్రం సృష్టించ లేదు. నా నిర్ణయాన్ని ఖచ్చితంగా తెలియచేశాను.

అందుకు మీ నాన్నగారు విసుగ్గా "ప్రతి కథా సంచలనం సృష్టించాలంటే ఎలా కుదురుతుంది? 'చివరకు మిగిలింది' కథను యథార్థ సంఘటన ఆధారంగా చేసికొని జాగ్రత్తగా తీర్చి దిద్దిన కథ. ప్రతి కథకు యథార్థ సంఘటనలు, ప్రత్యేక పరిస్థితులు ఎలా కలిసి వస్తాయి?" అన్నాడు.

"ఆ విషయం పత్రికల వాళ్ళు పాఠకులు గమనించరు గదా! నిరాశ పడకుండా మరో కథ వ్రాసి పంపించండి" అన్నాను. వెంటనే మరో కథ వ్రాసి ప్రముఖ పత్రికకు పంపాడు. గోడకు కొట్టిన

బంతిలా కథ వెనక్కు రావడమే గాదు, సంపాదకుని లెటరును కూడా మోసుకువచ్చింది. అందులో "మీరీసారి పంపిన కథ కూడ చివరకు మిగిలింది కథా స్థాయిలో లేదు. మా పాఠకులు మీ కథ కోసం జాబులు వ్రాస్తున్నారు. దయచేసి మీరు 'చివరకు మిగిలింది' కథా స్థాయిలో మరొక కథను పంపిస్తారని ఆశిస్తున్నాము" అని. ఏం చేయాలో అర్థం కాలేదు మాకు. వరుసగా మరో నాలుగు పత్రికలకు పంపాడు. వారం తిరక్కముందే అన్ని పత్రికలు వెనక్కు పంపాయి. ఒక్కసారి మమ్మల్ని దైన్యం ఆవరించింది. అందమైన పూల తోటలా భావించిన మా జీవితం పెను తుఫాను తాకిడికి గురైన మల్లె తోటలా అనిపించింది. ఒక గొప్ప విజయం వెనుక ఇంత పరాజయం ఉంటుందని ఊహించలేదు. ఒక అగ్రశ్రేణి కథా రచయిత నుండి ఒక సామాన్యమైన కథ రావటానికి ఏ పత్రికా ఒప్పుకోవడం లేదు. కుటుంబం గడవడం కష్టమైంది. పిల్లలు పెద్ద వాళ్ళవుతున్నారు. ఎంతో గొప్పపేరు తెచ్చిన 'చివరకు మిగిలేది' కథ మా జీవితంలో విషాదం నింపుతుందని మేమూహించ లేదు. రచనలు చెయ్యనని మీ నాన్నగారు మొండి కేశారు. నేనాయనకు ధైర్యం చెప్పి "మీ కథనంలో బలముంది. భయపడకుండా ప్రయత్నించండి. తప్పకుండా మనకు మంచి రోజులొస్తాయి" అన్నాను. ఆయన కథలు వ్రాస్తూనే ఉన్నాడు. అవి వెనక్కు వస్తూనే ఉన్నాయి. రానురాను కుటుంబ పరిస్థితి గడ్డుగా తయారైంది. మరేదైనా పని చూసుకోకపోతే కుటుంబం పస్తులుండక తప్పని స్థితి ఎదురైంది. ఒక రోజు మీ నాన్నగారు బజారునుండి వచ్చి ఏదో దీర్ఘాలోచనలో ఉన్నట్లుగా ఉంటే "విషయం ఏమిటి? ఎందుకలా ఉన్నారు?" అన్నాను. ఆయన గాఢంగా నిట్టూర్చి "మన కుటుంబ పరిస్థితి తెలుసుకున్న మిత్రుడొకడు నా కొక సలహా ఇచ్చాడు."

"ఏమిటండీ అది" అన్నాను.

"నా రచనలను మారు పేరుతో పత్రికకు పంపించ మన్నాడు. నాకు మొదట్లో అర్థం కాలేదు. అర్థమైన తరువాత గంభీరంగా మారిపోయాను. ఇద్దరి మధ్యా చాలసేపు నిశ్శబ్దం అలుముకొంది. కొద్ది సమయం తరువాత 'మారు పేరుతో రచనలు పంపించటమంటే రచయితగా నా పేరు మరుగున పడినట్లేగా" అన్నాడు జీరబోయిన కంఠంతో, "అవునండి! కానీ అంతకంటె వేరే మార్గం లేదు" అన్నాను. ఆయన మాట్లాడలేదు. ఆయన ముఖంలోని బాధనర్థం చేసికొని "చూడండీ! కీర్తి గొప్పదే కాదనను. కానీ మనలను పస్తులుంచే కీర్తి ఎందుకు? మీ పేరుతో రచనలు అచ్చుకావటం లేదు. అదే మారు పేరుతో అయితే ఇప్పుడు వెనక్కు వచ్చిన కథల స్థాయి చాలు పత్రికల్లో అచ్చులో రావటానికి. అందుకని మారు పేరుతో కథలు పంపి మన కుటుంబాన్ని ఆకలి దప్పుల నుండి కాపాడండి" అన్నాను వేడి కోలుగా ఏమనుకున్నాడో ఏమో! మరుసటి రోజునుండి మారుపేరుతో పత్రికలకు రచనలు పంపించడం ప్రారంభించాడు. పంపించిన ప్రతి కథ అచ్చైంది. అవసరానికి మించిన డబ్బొచ్చింది. త్వరలోనే మా స్థితి బాగు పడింది. ధనవంతులమైనాము. డబ్బొచ్చే కొలది రెట్టించిన ఉత్సాహంతో రచనలు చేయసాగాడు. ఆ ఉత్సాహమే మరో బ్రహ్మాండ మైన కథ మీ నాన్నగారి చేత వ్రాసేలా చేసింది. కథ పేరు గుళిక, కథ విన్న నేను నివ్వెర పోయాను. చాల సేపు నోట మాటరాలేదు. కొంత సేపటికి తెప్పరిల్లి ఆయన చేతులు పట్టుకు ఊపేస్తూ "ఎంతో అద్భుతంగా ఉందండీ కథ. 'చివరకు మిగిలింది' కథకంటె మంచి పేరు తీసుకు వస్తుంది" అన్నాను. "అంటే మరలా మనం దరిద్రులం కాబోతున్నా మన్నమాట!" అన్నాడు.

"అదేలాగండి?" అన్నాను నేను ఆశ్చర్యంగా.

"ఎలా ఏముంది? ఈ గుళిక కథ అచ్చైతే ఈ మారు పేరుకు కూడ మంచి పేరు వస్తుంది. మరలా అంతకు మించిన కథలు వ్రాయమని పత్రికల సంపాదకులు కోరతారు. వెంటనే అటు వంటి కథలు వ్రాయడం కుదరదు. మామూలు కథలు వాళ్ళు అచ్చేసుకోరు. ఈ మారు పేరు కూడ మరుగున పడవలసి వస్తుంది." అన్నాడు ఆవేదనగా.

మీరిద్దరు పెరిగి పెద్ద వారవుతున్నారు. మీ భవిష్యత్తూ మా కళ్ళ ముందు మెదిలింది. ఈమారు పేరు కూడ మరుగున పడితే జరిగే పరిస్థితి మమ్మల్ని కదిలించి వేసింది. మరుసటి రోజు మీ నాన్నగారు బజారు నుండి ఒక ఇనప్పెట్టె కొను క్కొచ్చారు. క్రొత్తగా వ్రాసిన 'గుళిక' కథను అందులో పెట్టి తాళం వేసి పెట్టెను అటక మీదకెక్కించాడు.

నాకేమర్థం కాక "ఎందుకండీ! అలా చేస్తున్నారు?" అన్నాను.

"నిన్న వ్రాసిన గుళిక కథను పెట్టెలో భద్రపరచి తాళం వేసి అటకెక్కించాను. ఈ తాళం చెవిని నదిలో పారేస్తాను" అన్నాడు.

"అయ్యో! అలా ఎందుకు చేస్తారండీ!"

"ఎందుకంటే" అనబోయి ఆగిపోయాడు. ఆయన కళ్ళు సజలమయ్యాయి. "ఇనప్పెట్టెలో ఒక మహోన్నతమైన సాహిత్యపు గుళిక ఉంది. ఈ విషయం నాకూ నీకూ తప్ప ఎవ్వరికీ తెలియదు. నా మరణానంతరం నా రచనల కోసం ఎవరైనా వస్తే ఇది దొరుకుతుంది. నా అసలు పేరుతో ఈ కథ అప్పుడు అచ్చవుతుంది. ప్రస్తుతం మారు పేరుతో వస్తున్న కథలు కూడ నావేనని ప్రజలు తెలుసుకుంటారు. ఈ కథ వల్ల సాహిత్య వాసనలు గుబాళిస్తాయి. అపుడొచ్చే పేరు ప్రతిష్టలు మనకుటుంబానికి ఎలాంటి హానీ చెయ్యవు. ఎందుకంటే అప్పుడు నేను బ్రతికి ఉండను కనుక. మరల 'గుళిక'కు మించిన కథ వ్రాయమని ఎవరూ నన్నడగలేరు గదా!" అన్నాడు.

కథ చెప్పటం పూర్తయింది. అందరి కళ్ళలో ఆవేదనతో కన్నీరు నిలిచింది. ❋

## గంగూలిపై నగ్మా కన్ను



ఈ మధ్య భారత్ క్రికెట్ టీమ్ కెప్టెన్ సౌరభ్ గంగూలిపై నగ్మా కన్ను పడింది. దాంతో గంగూలీ గందరగోళంలో పడ్డాడు. ఈ మధ్య ఆటలో కూడా సరిగ్గా ధ్యాస చూపించలేక పోతున్నాడు. ఇది తెలిసిన గంగూలీ భార్య డొన్నా మండిపడిందట. నగ్మా వంపుసొంపులకు దాసోహం అంటున్న గంగూలీని దారిలో పెట్టాలని ప్రయత్నిస్తోంది. ఇంతకుముందు అజారుద్దీన్ కూడా సంగీత బిజలానీ వలలో పడి, చివరకు కట్టుకున్న భార్యను వదిలి, సంగీతను పెండ్లాడాడు. ఇప్పుడు గంగూలీ కూడా నగ్మా వెంటే నడుస్తాడా? అని అందరూ సస్పెన్సులో మునిగి పోయారు.